ప్రజాజ్యోతి
నిజామాబాద్ కామారెడ్డి
ఆదివారం | 23 | మార్చి | 2025 | పేజీలు: 5

## కోర్టు ఆవరణలో కిరోసిన్ పోసుకున్న వ్యక్తి



2

# స్కానింగ్ కేంద్రాలపై నిఘా పెంచాలి

### జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 22.** జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో పి.సి.పి.ఎన్.డి.టి.( గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షా) చట్టం అమలు కోసం జిల్లా మల్టి మెంబర్ అప్రాప్రియేట్ అథారిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన కలెక్టర్ ఛాంబర్ లో నిర్వహించబడినది. ఇట్టి సమావేశంలో జిలా జడ్జ్ మాట్లాడుతూ స్కానింగ్ కేంద్రాల్లో రికార్డులు, రిజిష్టర్ ల నిర్వహణ పకడ్బందీగా ఉండేటట్లు చూడాలి మరియు గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షా చట్టం లో గల నిబంధనలు అమలు జరిగేలా పర్యవేక్షించాలి మరియు ఈ చట్టం లోని నిబంధనలు పాటించని స్కానింగ్ కేంద్రాల పట్ల కఠిన వైఖరి తో తగు చర్యలు చేపట్టాలని సూచించారు.కలెక్టర్ మాట్లాడుతూ స్కానింగ్ కేంద్రాలను తరచుగా వైద్య శాఖ అధికారులు తనిఖీలు

..మిగతా 4లో



### వర్షానికి నేలకొరిగిన
## మొక్కజొన్న పంటలు

**రాజంపేట మార్చి 22 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండల పరిధిలోని తలమడ్ల, ఆరేపల్లి, బసవన్నపల్లి, అర్గొండ, గ్రామాలలో శుక్రవారం సాయంత్రం కురిసిన వర్షానికి మొక్కజొన్న పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. వర్షపు ప్రభావంతో పంటలు నేలకొరిగాయని సంబంధిత అధికారులు తెలిపారు. క్లస్టర్ ఏఈవోలు శనివారం నష్టాన్ని పరిశీలించారు. ప్రాథమిక అంచనాల ప్రకారం, మండలంలో మొత్తం 26 ఎకరాల మొక్కజొన్న పంట నేలకొరిగినట్టు గుర్తించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడిన అధికారులు, వారికి అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ



కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఏ.శ్రుతి, రాజంపేట మండల ఏఈవోలు, శిల్ప, స్వాతి, బాలకిషన్, స్థానిక రైతులు పాల్గొన్నారు. రైతులు తమ పంట నష్టానికి పరిహారం కోసం ప్రభుత్వాన్ని ఆశిస్తున్నట్టు తెలిపారు. అధికారుల నివేదిక ఆధారంగా ప్రభుత్వ సహాయం అందించేందుకు చర్యలు తీసుకుంటారని సమాచారం.



## అధ్యాపకులు వృత్తి నిబద్ధతతో పని చేయాలి

### జిల్లా ఇంటర్ విద్య అధికారి

**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** పేద, బడుగు, బలహీన, మైనారిటీ వర్గాలకు చెందిన విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు వృత్తి నిబద్ధత తో పని చేసి వారి భవిష్యత్ ను తీర్చి దిద్దాలను జిల్లా ఇంటర్ విద్యాధికారి తిరుమలపుడి రవికుమార్ అన్నారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా నూతన జూనియర్ అధ్యాపకులను జిల్లాలో నియమించిన సందర్భంగా జిల్లా ప్రభుత్వ అధ్యాపకుల

..మిగతా 2లో

### విజయవంతంగా ముగిసిన
## ఇంటర్ పరీక్షలు

### డిఐఈవోను అభినందన కలెక్టర్

2



## విజయవంతంగా ముగిసిన ఇంటర్ పరీక్షలు

ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: ఇంటర్మీడియట్ 2024-25 విద్యా సంవత్సరం పరీక్షలను పకడ్బందీగా విజయవంతంగా నిర్వహించినందుకు జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు జిల్లా ఇంటర్ విద్య అధికారితో పాటు పరీక్షల నిర్వహణ కమిటీని అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంటర్ విద్యాధికారి కలెక్టర్‌కు పుష్పగుచ్ఛమిచ్చి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఇంటర్ విద్యా ఆధికారి తిరుమలపుడి రవికుమార్ మాట్లాడుతూ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు జిల్లా కలెక్టర్ ఆదేశం మేరకు జిల్లా పరీక్షల విభాగంకు విద్యుత్ శాఖ,ఆర్టీసీ,ఆరోగ్యశాఖ,పోస్టల్ శాఖ,మున్సిపల్,గ్రామ పంచాయతీ విభాగాలు సహకరించాయని అన్నారు.అలాగే జాయింట్ కలెక్టర్ కిరణ్ కుమార్ ఎప్పటికప్పుడు తమకు సహకరిస్తూ అన్ని విభాగాలను సమన్వయం చేసి తమను ఇంటర్ పరీక్షలను విజయవంతంగా పూర్తి చేసేందుకు ముందుకు నడిపించారన్నారు. ఈ కార్యక్రమంలో పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులు చిన్నయ్య, రజియోదిన్,అస్లాం,హై పవర్ కమిటీ శ్రీనాథ్ పాల్గొన్నారు.

## అధ్యాపకులు వృత్తి నిబద్ధతతో పని చేయాలి

**మొదటి పేజీ తరువాయి...**

సంఘం ఆధ్వర్యంలో శనివారం ఖిల్లా బాలుర జూనియర్ కళాశాలలో నిర్వహించిన సమావేశంలో డిఐఈవో రవికుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే విద్యా సంవత్సరంలో అధిక సంఖ్యలో ప్రభుత్వ జూనియర్ కళాశాల లలో విద్యార్థులను చేర్పించి,వారికి కార్పొరేట్ విద్యకు ధీటుగా బోధిస్తూ సమాజాభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. సమావేశానికి అధ్యక్షత వహించిన జిల్లా అధ్యాపకుల సంఘం అధ్యక్షులు నర్సయ్య మాట్లాడుతూ అధ్యాపక వృత్తి కి అవకాశం సాధించిన వారందరికీ అభినందనలు తెలియజేస్తూ ప్రతి ఒక్కరూ శాయశక్తులా కళాశాల అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. లక్షలాది రూపాయలను వెచ్చిస్తూ ఇంటర్ విద్యను అభ్యసిస్తున్న వారిని ప్రభుత్వ కళాశాల ల వైపు మళ్లించేందుకు కృషి చేస్తూ మంచి విద్యాబోధనను అందించాలని ఆకాంక్షించారు. కళాశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యాపకులను జిల్లా ప్రభుత్వ అధ్యాపకుల సంఘం తరఫున సన్మానించారు. సమావేశంలో ప్రిన్సిపాల్ ల సంఘం జిల్లా అధ్యక్షులు చిన్నయ్య, ప్రధాన కార్యదర్శి చంద్ర విట్టల్, ప్రిన్సిపాల్ లు కాలింగ్ పాషా,శ్రీనాథ్,రజియుద్దిన్ అస్లాం,గంగాధర్,ప్రభుత్వ అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి నారాయణ,మహిళా కార్యదర్శి పవన శ్రీ,సంయుక్త కార్యదర్శి సురేష్ బాబు,కోశాధికారి ప్రసాద్,సభ్యులు జాఫర్,ప్రకాష్,రఘునందన చార్యులు,సురేష్,శంకర్,అరవింద్ పలువురు సీనియర్ అధ్యాపకులు పాల్గొన్నారు. సర్వీస్ కమిషన్ ద్వారా నియమితులైన 46 మంది ప్రభుత్వ జూనియర్ అధ్యాపకులు జిల్లాలోని పలు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విధుల్లో చేరారు. వీరందరూ ప్రభుత్వ అధ్యాపకుల సంఘంలో చేరుతున్నట్లు జిల్లా అధ్యక్షులు నర్సయ్య ప్రకటించారు.

## కోర్టు ఆవరణలో కిరోసిన్ పోసుకున్న వ్యక్తి

ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: నిజామాబాద్ జిల్లా కోర్ట్ ఆవరణలో ఓ వ్యక్తి కిరోసిన్ పోసుకున్న ఘటన కలకలం రేపింది. శనివారం ఉదయం కోర్ట్ ఆవరణలో నర్సింగ్ అనే వ్యక్తి చేతిలో కిరోసిన్ డబ్బా పట్టుకొని వచ్చాడు. తన ఒంటిపై కిరోసిన్ పోసుకోవడంతో గమనించిన కోర్టు సిబ్బంది అప్రమత్తమై నర్సింగ్ ను అడ్డుకున్నారు. అనంతరం 1వ టౌన్ పోలీసులకు అప్పగించారు. ఆత్మహత్యకు పాల్పడ్డ బాధితుడు నర్సింగ్ మాట్లాడుతూ తన తండ్రి వ్యవసాయ శాఖలో పనిచేస్తూ మృతి చెందాడని తెలిపారు. అయితే కారుణ్య నియామకం కింద తనకు రావాల్సి ఉండగా నా సోదరుడు ఇబ్బంది పడుతున్నాడని ఇప్పించడం జరిగింది అన్నారు. తనకు ఉద్యోగం ఇప్పిస్తే కొంత డబ్బు ఇస్తానని నా సోదరుడు మాట ఇచ్చి ఇబ్బందులు గురి చేస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. తాను ఆటో నడుపుకుంటున్నానని, డబ్బులు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నాడని వాపోయాడు. తనకు న్యాయం చేయాలని వేడుకున్నాడు.

# పదవ తరగతి పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన సీపీ సాయి చైతన్య



ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: పదవ తరగతి పరీక్ష కేంద్రాలను పోలీస్ కమీషనర్ సాయి చైతన్య తనిఖీ చేశారు. జిల్లా కేంద్రంలోని ఎస్ఎఫ్ఎస్ స్కూల్ ల పరీక్ష కేంద్రాన్ని సందర్శించి పరీక్షా సరళి పరిశీలించారు. పరీక్షలు నిర్వహిస్తున్న అధికారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎక్కడ కూడా లోపాలు ఉండకుండా పర్యవేక్షణ చేయాలన్నారు. అన్ని పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్ 163 బీఎన్ఎస్ ఎస్ యాక్ట్ -2023 అమలులో ఉంటుందని,అన్ని పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా జిల్లా పోలీస్ శాఖ పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పరీక్షా సమయంలో విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్‌ను సమర్థంగా నియంత్రించాలని పోలీసు అధికారులను ఆదేశించారు.విద్యార్థులు పరీక్షలు బాగా రాయాలని,ఎవ్వరూ కూడా అవకతవకలకు పాల్పడవద్దని ప్రతీ ఒక్కరు కష్టపడి చదివి టైమ్ మేనేజ్మెంట్ చేసుకుంటూ పరీక్షలు రాయాలని కోరారు. విద్యార్థులు నిర్ణీత సమయానికి ముందే పరీక్షా కేంద్రాలకు రావాలని అన్నారు. పరీక్షా కేంద్రంలోకి ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదన్నారు. అలాగే స్పార్ట్ వాల్యేషన్ జరుగుతున్న నిర్మల హృదయ స్కూల్ సందర్శించి పరిశీలించారు.సీపీ వెంట టౌన్ సిఐ శ్రీనివాస్ రాజ్, బందోబస్తు సిబ్బంది ఉన్నారు.

# రైతు రుణమాఫీని అర్హులైన రైతులందరికి అందించాలి

### సహకార సంఘం అధ్యక్షులు మగ్గరి హన్మండ్లు.. బినోల సోసైటి 63 వ మహాజన సభ లో పలు తీర్మానాలు







ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: నవిపేట్ మండలం బినోల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో 63 వ మహాజన సభ శనివారం నిర్వహించారు. సహకార సంఘం ఆద్యక్షులు మగ్గరి హన్మండ్లు ఆద్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా సభ దృష్టికి పలు అంశాలను తీసుకువచ్చారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ప్రవేశపెట్టిన రైతు రూణ మాపి ని ఆర్హులైన రైతులందరికి ఆందించాలని,రైతు బందు పూర్తి స్థాయిలో రైతుల ఖాతాలో జమ చేయలని రైతులు సభ దృష్టికి తీసుకువచ్చారు. మహాజన సభలో సంఘ సీఈవో రమేష్ సంఘం లావాదేవిలను, లాభనష్టల ఖాతను చదివి వినిపించారు.ఆనంతరం సమావేశంలో కోన్ని తీర్మానాలను ప్రవేశపెట్టి ఆమోదించారు. 2025-26 ఆర్థిక సంవత్సరంనకు సంఘం యొక్క బడ్జెట్ అంచనా బడ్జెట్ రూపొందించి ఆమోదించారు. నారాయణపూర్ లో నూతన ఎరువుల గిడ్డంగి నిర్మించుటకు తీర్మానించారు. 2023-24 ఆర్థిక సంవత్సరం ఆడిట్ నందు చూపించినటువంటి లోపాల పట్టికలను సమాధానపరచుతూ తీర్మానం చేపట్టారు.2025 రబీ సీజన్ నకు సంఘ పరిధిలోని కొనుగోలు కేంద్రాలకు ఇన్చార్జిలను నియమిస్తూ తీర్మానించారు.లింగాపూర్ లో నిర్మించినటువంటి ఎరువుల గిడ్డంగి యొక్క అంచనా వేయానికి మించి అయినటువంటి 17వేల రూపాయలను బిల్లు చెల్లించడానికి,సంఘం నందు సాంకేతిక కారణాల వల్ల రుణం మాఫీ రాని సభ్యులకు ప్రాథమికంగా సంబంధిత సాఫ్ట్వేర్ కంపెనీ పై న్యాయపరమైనటువంటి చర్యలు చేపట్టుట ఆ తరువాత సంఘ సభ్యులు నష్టపోకుండా వారి రుణమాఫీ పూర్తిగా ఆయ్యేలా చూడాలని జిల్లా సహకార అధికారి అనుమతి తీసుకుంటూ తీర్మానించారు.సంఘ కార్యాలయానికి అనుకొని ఉన్నటువంటి ఖాళీ స్థలంలో మొరం వేయుటకు డిసిఓ అనుమతి తీసుకుని చేయుటకు తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఖాజా ఆశమెద్దిన్, పాలకవర్గ సభ్యులు ఆంజాగౌడ్, విజయ్,ప్రదిప్ రావు,బాలు చందర్,కాసార్ల లక్ష్మి,సంపూర్ణ, సంఘ సిబ్బంది,వివిద గ్రామల రైతులు పాల్గొన్నారు.

# ఆర్ఆర్ చౌరస్తా రియల్ ఎస్టేట్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం



ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: జిల్లా కేంద్రంలోని గుజరాతి ఫంక్షన్ హాల్ లో ఆర్ఆర్ చౌరస్తా రియల్ ఎస్టేట్ అసోసియేషన్ ప్రమాణ స్వీకార వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాంభూపాల్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు దండు శేఖర్, సిర్ప రాజు, గాండ్ల లింగం లు పాల్గొని నూతన కార్యవర్గం చేత ప్రమాణస్వీకారం చేయించారు. అసోసియేషన్ అధ్యక్షులుగా జిల్లెల్ల రమేష్, ప్రధాన కార్యదర్శిగా పసుల నర్సింగ్ రావు, కోశాధికారిగా గొల్లపల్లి రమణ గౌడ్,లతో పాటు నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం అతిథులు మాట్లాడుతూ సంఘ సభ్యులు సమైక్యంగా ఉంటూ కార్యకలాపాలు జరపాలని, రియల్ ఎస్టేట్లో జరుగుతున్న మోసాలను అరికడుతూ వ్యాపారాలు కొనసాగించాలన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని శాలువలు పూలమాలలతో సత్కరించారు.

# బీడి కార్మికులకు పెరిగిన కరువు భత్యం చెల్లించాలి

## తెలంగాణ నూతన బీడి కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివ్వంది సత్యం





**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 22.** తెలంగాణ రాష్ట్రంలో గల 7 లక్షల బీడి కార్మికులకు ఏప్రిల్ నుంచి పెరిగిన కరువు భత్యం(వీడీఏ) వెంటనే అమలు చేసి చెల్లించాలని తెలంగాణ నూతన బీడి కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యద ర్శి శివ్వంది సత్యం డిమాండ్ చేశారు. శనివారం కామారెడ్డి పట్టణంలోని పెద్దబజార్ లో గల బీడి కారా□నాలో బీడీ కార్మికులకు పెరిగిన కరువు భత్యం గురించి కార్మికులతో మాట్లాడారు. ప్రభుత్వం పెరిగిన కరువు భత్యం ఏప్రిల్ 12025 నుండి బీడి కంపెనీల యాజమానులు కార్మికులకు చెల్లించాలని ఆదేశాలు జారీ చేసినట్లు పేర్కొన్నారు. నిత్యవసరల సరుకుల పెరుగుదలకు అనుగుణంగా కార్మికులకు వెయ్యి బీడిలకు రూ.10 రూపాలయల 40 పైసలు పెంచినట్లు తెలిపారు. కార్మికులకు పెరిగిన కరువు భత్యంతో కలిపి వెయ్యి బీడిలకు 261 రూపాయల 97 పైసలు చెల్లించాలన్నారు. అలాగే నెలసరి ఉద్యోగులకు రూ.312, ప్యాకర్లకు 65 వేల బీడిలు చూడితే 10 రూపాయల 40 పైసలు పెరిగినట్లు తెలిపారు. ఈ పెరిగిన కరువు భత్యాన్ని ఏప్రిల్ నుండి ఆమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బాలమణి, సుగుణ, స్వప్న, లక్ష్మీ, దేవవ్వ, కళావతి, లక్ష్మీనర్సవ్వ, శాంతవ్వ, బుచ్చవ్వ, చంద్రకళ, బీడి కార్మికులు పాల్గొన్నారు.



# మా నాయకుడుపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేదే లేదు

## యూత్ అధ్యక్షుడు శశికాంత్

**(ప్రజా జ్యోతి) ఆర్ సి బాన్సువాడ మార్చ్ 22.** బీర్కూరు మండలం దామరంచ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎక్బల్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారని, ఆయన కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా అండగా ఉంటామని బీర్కూరు కాంగ్రెస్ నాయకులు అన్నారు . ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, మాజీ డిసిసిబి చైర్మన్ భాస్కర్ రెడ్డి, రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీ చైర్మన్ కాసుల బాలరాజ్ అన్ని విధాలుగా ఆయన కుటుంబానికి అండగా ఉంటారన్నారు. మల్లాపూర్ గ్రామనికి చెందిన ద్రోణవల్లి సతీష్ , మా నాయకుడు పోచారం శ్రీనివాస్ రెడ్డి పై లేనిపోని ఆరోపణలు చేస్తున్నాడని, 40 సంవత్సరాలు పోచారం అనుచరుడుగా ఉండి అన్ని విధాల లబ్ధి పొంది వెన్నుపోటు పొడిచారని మండి పడ్డారు. సీనియర్ నాయకులు ఇక్బాల్ మరణిస్తే దాన్ని రాజకీయం చేయడం ఎంతవరకు సమంజసం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. టెండర్ పూర్తయిన పనులను ఎమ్మెల్యేకు ఆపే అధికారం ఉంటుందా.. లేనిపోని ఆరోపణలు చేస్తూ మా నాయకుని పై బురద చల్లే ప్రయత్నం చేస్తే ఊరుకోమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ విజయ ప్రకాష్, మాజీ సర్పంచ్ సానేపు గంగారం, మాజీ ఎంపీటీసీ సందీప్ పటేల్, యూత్ అధ్యక్షులు మియాపూర్ శశికాంత్ , ఆరిఫ్, కోరిమే రఘు, బుడ్డ రాజు, లాడేగాం గంగాధర్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# అసంపూర్తిగా ఉన్న డ్రైనేజి నిర్మాణం చేపట్టాలి



**నాగిరెడ్డిపేట్ మార్చి22(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట మండలంలో నూతనంగా నిర్మిస్తున్న జాతీయ రహదారి 765–డి విస్తరణ పనులలో భాగంగా మండలంలోని పోచారం గ్రామంలో చేపట్టిన డ్రైనేజి నిర్మాణం అసంపూర్తిగా ఉండడంతో అవస్థలు పడుతున్నట్టు గ్రామస్థులు తెలిపారు.డ్రైనేజి నిర్మాణం అసంపూర్తిగ ఉండడంతో శుక్రవారం సాయంత్రం కురిసిన అకాల వర్షానికి డ్రైనేజీ లో నీరు నిండిపోయి రోడ్డుపైకి చేరాయని గ్రామస్థులు ఆరోపించారు.ఆ డ్రైనేజి నిర్మాణన్ని అసంపూర్తిగా నిర్మాణం చేసి వదిలేశారని డ్రైనేజి నీటిని బయటకు పంపడంతో ఆ నీరు పాఠశాల ప్రహరీ గోడ,నుండి టాయిలెట్ లోకి వెళ్లాయని దాంతో పాఠశాలలో దుర్గాందాన్ని వెదజల్లుతుందని అలాగే ప్రహరీ గోడ కూలిపోయే ప్రమాదం ఉందని గ్రామస్థులు కాంట్రాక్టర్ పై తీవ్ర ఆగ్రహం చేశారు.సర్వీస్ రోడ్డు ఏర్పాటు చేసేటప్పుడు 200మీటర్ల సీసీ డ్రైనేజీ ను ఏర్పాటు చేస్తామని ఇప్పటివరకు ఆ నిర్మాణం చేపట్టలేదని అసంపూర్తిగా ఉన్న డ్రైనేజిను పూర్తి చేశాకే రహదారి పనులు మొదలు పెట్టాలని కాంట్రాక్టర్ ను నిలదీశారు.డ్రైనేజి పనులు అసంపూర్తిగా ఉండడం వలన తీవ్ర అవస్థలు పడుతున్నామని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు.



# బిబిపేటలో ఉపాధి హామీ పనులను పరిశీలించిన మండల ప్రత్యేక అధికారి

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి (బిబిపేట) మార్చి 22.** కామారెడ్డి జిల్లా బీబీ పేట మండలం శివారు రాంరెడ్డిపల్లి గ్రామంలో శనివారం ఉపాధి హామీ పనులను మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్ పరిశీలించారు. ఉపాధి హామీ పనులలో కూలీల సంఖ్యను అడిగి తెలుసుకున్నారు. వేసవికాలంలో ఉపాధి హామీ కూలీలు తీసుకునే జాగ్రత్తలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. కూలీలకు త్రాగునీటి సౌకర్యం, టెంటు వంటి సదుపాయాలు కల్పించాలని అన్నారు. వేసవిలో వడదెబ్బ తగలకుండా తీసుకోని జాగ్రత్తలపై వారికి వివరించారు. పనులలో కూలీల సంఖ్య పెంచి వారి సౌకర్యాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పూర్ణ చంద్రోదయ కుమార్, ఉపాధి హామీ, సిబ్బంది పాల్గొన్నారు.

# 24 నుండి ఫిజిక్స్, ఎకనామిక్స్ మూల్యాంకనం

**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** ఈనెల 24వ తేదీ నుండి ఫిజిక్స్,ఎకనామిక్స్ సబ్జెక్టుల మూల్యాంకనం ప్రారంభమవుతుందని జిల్లా ఇంటర్ విద్య అధికారి తిరుమలపూడి రవికుమార్ తెలియజేశారు. ఫిజిక్స్,ఎకనామిక్స్ అధ్యాపకుల ఆర్డర్ కాపీలను ఇంటర్ బోర్డు ఆయా కళాశాల లాగిన్లలో నిక్షిప్తం చేసినట్లు తెలియజేశారు. వెంటనే తమ అపాయింట్మెంట్ ఆర్డర్లను డౌన్లోడ్ చేసుకొని 24వ తేదీన ఉదయం పదిన్నర గంటలకు మూల్యాంకన కేంద్రంలో అధ్యాపకులు రిపోర్టు చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ,ప్రైవేట్, ఎయిడెడ్,ఆయా గురుకుల కళాశాలల ప్రిన్సిపాల్ లు వెంటనే ఫిజిక్స్,ఎకనామిక్స్ అధ్యాపకులను రిలీవ్ చేయాలని ఆదేశించారు. ప్రైవేట్ ప్రిన్సిపాల్ లు వెంటనే మూల్యాంకనం ఆర్డర్ కాపీలు వచ్చిన అధ్యాపకులను విధుల నుండి రిలీవ్ చేయనట్లయితే ఇంటర్ బోర్డు ఆదేశాల మేరకు కఠినమైన చర్యలు తీసుకుంటామని ఇంటర్ విద్య అధికారి స్పష్టం చేశారు. నాట్ అప్పాయింట్డ్ లిస్టులో ఉన్న అధ్యాపకుల ను కూడా మూల్యాంకనం విధుల్లోకి తీసుకుంటామని జిల్లా ఇంటర్ విద్యార్థి అధికారి తెలిపారు.



# చెరువు ఆయకట్టు రైతులకు నీరు అందించాలి

### ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ రావు

**రామారెడ్డి మార్చ్ 22 (ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ రావు వారి నివాసంలో శనివారం రామారెడ్డి పిఏసిఏస్ వైస్ చైర్మన్ అమ్ముల పశుపతి, ఏఎంసీ డైరెక్టర్ ఎండి. రావుఫ్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు బండి ప్రవీణ్, ఆయకట్టు రైతుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మదన్మోహన్ రావు ను కలిశారు. అడ్లూర్ ఎల్లారెడ్డి పెద్ద చెరువు ఆయకట్టు రైతులు మాట్లాడుతూ అడ్లూరు ఎల్లారెడ్డి పెద్ద చెరువు ఆయకట్టు గ్రామాలు ఇస్రోజీవాడి, గొల్లపల్లి,రామారెడ్డి మీదుగా వచ్చే కాలువ పునరుద్ధరించుట కొరకు ఎమ్మెల్యేను కోరగా తక్షణమే స్పందించి ఇరిగేషన్ డిఈ తో మాట్లాడి రైతులకు వెంటనే కాల్వ ద్వారా నీటిని అందించి పంటలను కాపాడాలని ఆదేశించడం జరిగింది. రామారెడ్డి రైతులు ఎమ్మెల్యే కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలపడం జరిగింది.ఈ కార్యక్రమం లో రైతులు కుశన్నోళ్ల రమేష్,కుమ్మరి భాస్కర్,కట్లేకుంట కిషన్,ప్రతాప్ రెడ్డి, కొట్టె వెంకట్,గాండ్ల నర్సింలు, గాండ్ల రమేష్, బాలక్కొల్ల సంతోష్, ల్యాగాల సంతోష్ పాల్గొన్నారు.

# స్కానింగ్ కేంద్రాలపై నిఘా పెంచాలి

**మొదటి పేజీ తరువాయి...**

చేస్తూ లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తున్న స్కానింగ్ కేంద్రాల పై తీవ్రమైన చర్యలు చేపట్టాలని, నిబంధనలు పాటించని కేంద్రాల గుర్తింపు రద్దు చేయాలని సూచించారు . ఇట్టి సమావేశం అనంతరం జిల్లా రిజిస్ట్రేషన్ అథారిటీ సమావేశం జరిగింది.ఈ సమావేశంలో క్లినికల్ ఎస్టాబ్లిష్ మెంట్ యాక్ట్ నిబంధనలు పాటించని ఆసుపత్రులకు అనుమతులు మంజూరు చేయకూడదు, ఏవైనా ఆసుపత్రులు రిజిస్ట్రేషన్ లేకుండా ఉంటే వెంటనే వారికి నోటీసులు జారీ చేయాలని తెలిపారు. ఆర్.ఎం.పి.వైద్యుల పట్ల నిఘా పెంచి అర్హత లేకుండా ఆసుపత్రులు నిర్వహిస్తున్న వారి పైన కఠిన చర్యలు తీసుకోవాలని,అర్హత గల వైద్యులు రాసిన మందులనే మెడికల్ షాప్ లలో ఇవ్వాలని మందుల చీటీ లేకుండా మందులు ఇస్తున్న మెడికల్ షాప్ ల పైన చర్యల కోసం తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.. నిబంధనలు పాటించని ఆసుపత్రుల పైన స్కానింగ్ కేంద్రాల పైన చట్ట రీత్యా చర్య ల కోసం అవసరమైతే కేసులు పెట్టాలి సూచించారు.. ఈ సమావేశంలో జిల్లా కోర్టు జడ్జి వర ప్రసాద్, అడిషనల్ ఎస్.పి. వెంకటేశ్వరరావు, జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా.చంద్రశేఖర్, ప్రోగ్రాం అధికారులు.డా.శిరీష, డా.విద్య, డా.ప్రభు కిరణ్, ఇండియన్ మెడికల్ అసోసియేహన్ కార్యదర్శి డా.అరవింద్ , ఇంచార్జి డెమో వేణుగోపాల్ , ఆరోగ్య విస్తీర్ణ అధికారి చలపతి ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందుకు ఎమ్మెల్సీ కవిత రాక



**ప్రజా జ్యోతి ఆర్ సి బాన్సువాడ మార్చ్ 22.** కామారెడ్డి జిల్లా, బాన్సువాడ కు ఈ నెల 24న పట్టణంలోని పెద్ద మజీద్(జమ మజీద్)వద్ద బాన్సువాడ నియోజకవర్గ మైనారిటీ సోదరులకు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేస్తున్నట్లు బీఆర్ఎస్ నాయకుడు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ జుబేర్ తెలిపారు. ఇఫ్తార్ విందుకు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విచ్చేస్తున్నారని ఈ కార్యక్రమానికి ముస్లిం సోదరులు హాజరు కావాలని ఆయన పేర్కొన్నారు.

# కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ వారి ఆధ్వర్యంలో ఏప్రిల్ 19న చర్చా వేదిక



**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 22.** తెలంగాణ విశ్వవిద్యాలయం దక్షిణ ప్రాంగణంలో వచ్చే నెల 19 న జరిగే చర్చా వేదిక బ్రోచర్ను దక్షిణ ప్రాంగణ ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్. సుధాకర్ గౌడ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివిధ విభాగాల విద్యార్థులు, అధ్యాపకులు ఏప్రిల్ 19న జరిగే కార్యక్రమంలో పాల్గొనడానికి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థిరమైన వ్యవసాయం, భూమి విధానాలు, పర్యావరణ విద్య, బయోడైవర్సిటీ, నీటి పరిరక్షణ వంటి అంశాలు ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సి.జి.ఆర్ ప్రతినిధి డాక్టర్ ఎం. నవీన్ కుమార్, వెంకటేష్ మరియు యూనివర్సిటీ నుండి డా.ఎస్. నారాయణ గుప్తా, డాక్టర్ టీ. ప్రతిజ్ఞ, డాక్టర్ మోహన్ బాబు, డాక్టర్ హరిత, బాయ్స్ హాస్టల్ వార్డెన్ డాక్టర్ యాదాద్రి, గర్ల్స్ హాస్టల్ వార్డెన్ డాక్టర్ సునీత, రమాదేవి, ఉమెన్ సెల్ అసిస్టెంట్ డైరెక్టర్ వైశాలి తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి, రెవెన్యూ శాఖ మంత్రులకు కృతజ్ఞతలు తెలిపిన విఆర్వోల సంఘం అసోసియేట్ ప్రెసిడెంట్

### గత ప్రభుత్వం మమ్మల్ని దొంగలుగా చూసింది



**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 22.** విలేజ్ రెవెన్యూ ఆఫీసర్ వ్యవస్థను బిఆర్ఎస్ ప్రభుత్వం రద్దు చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామ పరిపాలన అధికారులుగా గుర్తిస్తూ ఆ వ్యవస్థను తిరిగి తీసుకువస్తూ జీవో నెంబర్ 41నీ విడుదల చేసిన ముఖ్యమంత్రి, రెవెన్యూ శాఖ మంత్రి, ఇతర మంత్రులకు వీఆర్వోల రాష్ట్ర సంఘం తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నామని ( వీఆర్వోల ) గ్రామ పరిపాలన అధికారుల సంఘం రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ మాణిక్యం అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీఆర్వోలకు జీవో నెంబర్ 41 ద్వారా గ్రామ పరిపాలన అధికారులుగా నియమించిన రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయానికి ముఖ్యమంత్రికి, రెవెన్యూ శాఖ మంత్రికి, ఇతరశాఖల మంత్రులకు, శాసనసభ్యులకు, జేఏసీ నాయకుడు లచ్చి రెడ్డి, గరికె ఉపేందర్ రావులకు విఆర్ఓల అసోసియేషన్ తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. గత ప్రభుత్వం మమ్ములను దొంగలుగా చిత్రకరించి చెట్టుకు ఒకరిని, గుట్టకుక్కర్ని చేసి మా పరువు ప్రతిష్టలు దెబ్బతిసి గ్రామ పరిపాలన కుంటుపడే విధంగా చేసిందని, ప్రజలకు అందుబాటులో లేకుండా వీఆర్ఏలను, వీఆర్వోలను వివిధ.శాఖలకు కేటాయించి గ్రామ పరిపాలనను చిందరవందర చేసిన గత.ప్రభుత్వం తప్పుల్ని గ్రహించిన ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు గ్రామస్థాయిలో మంచి పరిపాలన అందించడానికి, ప్రతి సంక్షేమ పథకాలు అర్హులకు చేరడానికి అర్హులు ఎవరో అనర్హులు ఎవరో లెక్క తేల్చి 62 శాఖలకు సంబంధించిన మంచి సుపరిపాలన అందించడానికి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి మా కామారెడ్డి జిల్లా వీఆర్ఏ ల సంక్షేమ సంఘం తరపున, బాధిత ప్రజల తరపున ధన్యవాదాలు తెలుపుతున్నాము అన్నారు. దుబాసి మాణిక్యం. గ్రామ పరిపాలన అధికారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ మరియు కామారెడ్డి జిల్లా అధ్యక్షులు తెలిపారు.

# సమాచారం అడుగుతే డబ్బులు అడుగుతున్నారంటున్నారు

### అధికారులు న్యాయం చేయాలి




**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 22.** వైద్యుల నిర్లక్ష్యంతో తన భార్యకు కుట్లు సరిగా వేయక ఇబ్బంది పడడం జరిగిందని, ఆ వైద్యం చేసిన వివరాలు డాక్టర్ రవి నీ అడుగుతే డబ్బులు అడుగుతున్నారని మమ్మల్ని బధనం చేస్తున్నారని తాడ్వాయి మండలం చిట్యాల గ్రామానికి చెందిన పులి సప్న, ప్రభాకర్ లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శనివారం కామారెడ్డి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ 2022 సంవత్సరంలో డెలివరీ కోసం కామారెడ్డి ప్రభుత్వ ఆస్పటల్కి వెళితే డెలివరీ చేశారని, ఆపరేషన్ చేసిన తర్వాత వైద్యులు కుట్లు సరిగా వేయకపోవడంతో గత సంవత్సరం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడం జరిగిందని, గత నవంబర్ నెలలో సూరారం వద్ద ఒక ప్రైవేట్ హాస్పిటల్లో మళ్లీ ఆపరేషన్ చేసుకోవడం జరిగిందని, అట్టి విషయాన్ని సమాచార హక్కు చట్టం ద్వారా, ఆపరేషన్ చేసిన వైద్యుల పేర్లు, వారి ఐడి నెంబర్ ఇవ్వాలని అడగడం జరిగిందని, అప్పుడున్న సూపరిండెంట్ డాక్టర్ విజయలక్ష్మిని ఇప్పటివరకు సమాచారం ఇవ్వకపోగా తమను డబ్బులు అడిగారని బదనం చేస్తుందన్నారు. ఇప్పటికి కూడా ఇవ్వలేదని ఒక పత్రికకు మేము డబ్బులు డిమాండ్ చేస్తున్నారని చెప్పడం చాలా బాధాకరమని, ఒకవేళ మేము డబ్బులు డిమాండ్ చేసినట్టు నిరూపిస్తే ఏ శిక్ష కైనా తాము సిద్ధంగా ఉన్నామని, అడిగిన సమాచారం ఇవ్వమంటే గత నాలుగు నెలలు గడుస్తున్నా ఇంతవరకు ఇవ్వడం లేదని, ఇట్టి విషయాన్ని జిల్లా కలెక్టరు దృష్టికి సోమవారం రోజున ప్రజావాణిలో తీసుకెళ్తామని, అవసరమైతే కన్జ్యూమర్ కోర్టుకు వెళ్తామని తెలిపారు.

# సిసి రోడ్డు పనులు ప్రారంభం



**రామారెడ్డి మార్చ్ 22 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండలం కన్నాపూర్ తండ గ్రామంలో శనివారం ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ రావు ఆదేశాల మేరకు ఈజీఎస్ నిధులతో పది లక్షల సిసి రోడ్ పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో తిరుపతిరెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల ఎస్టి సెల్ అధ్యక్షులు గోవింద్ నాయక్, గ్రామ తాజా మాజీ ఉపసర్పంచ్ సర్మన్ నాయక్, గ్రామ అధ్యక్షులు శంకర్ నాయక్, రాంచందర్ లచ్చిరా నాయక్, గోవింద్, రెడ్యా, లచ్చిరాం, శ్రీనివాస్, శ్రీరామ్ రవీందర్, రవి తేజ, సాధ్య మంగ్య, గుడి పూజారి పూల్య మహారాజ్, గ్రామ సెక్రెటరీ స్రవంతి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం నిర్మాణానికి భూమి కేటాయింపు





**సదాశివ నగర్ ప్రజా జ్యోతి మార్చి 22** కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం భూంపల్లి గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం నిర్మాణానికి భూమిని కేటాయించినట్లుగా గ్రామ పెద్దలు శనివారం సమావేశం నిర్వహించి, ఆరోగ్య శాఖ అధికారికి, గ్రామపంచాయతీ సెక్రటరీ సునంద కి ద్వారా తీర్మానం చేశారు. గత మూడు సంవత్సరాల క్రితం గ్రామానికి సబ్ సెంటర్ మంజూరైనప్పటికీ స్థలం ఇవ్వకపోవడంతో నిర్మాణం జరగలేదు. దీంతో అధికారులు ఎప్పటికప్పుడు గ్రామ పెద్దలను అడగడంతో ఎట్టకేలకు శనివారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో సమావేశం నిర్వహించి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల పక్కన శివాజీ విగ్రహానికి దగ్గరలో సబ్ సెంటర్ నిర్మాణానికి స్థలం కేటాయించారు. ఇట్టి స్థలంకు సంబంధించి గ్రామ పంచాయతీ తీర్మానం కాపీని సెక్రటరీ ద్వారా ఏఎన్ఎం లలితకు అందజేశారు. ఈ సమావేశంలో మాజీ జెడ్పిటిసి పడగెల రాజేశ్వరరావు ,మాజీ ఎంపీపీ గైని నాగేశ్వర్, పద్మాజివాడి సింగల్ చైర్మన్ గంగాధర్, గ్రామ మాజీ సర్పంచ్ రవీందర్ గౌడ్ , మార్కెట్ కమిటీ డైరెక్టర్ %ఎ% దత్తు రావు,కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు సుంకర నరసింహులు,గ్రామ పెద్దలు వెంకట్ నర్సు బాలయ్య, తీపిర్శెట్టి బాలచంద్రం , ఈదులయ్య గంగాధర్, సంగయ్య సంగజాడ భాస్కర్, తిపిరిశెట్టి హన్మాండ్లు,తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

**రామారెడ్డి మార్చ్ 22 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలో శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందిన ఘటన శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన పద్మ దినేష్ (52) మండల కేంద్రంలో ఆధార్, మీసేవ కేంద్రాన్ని భార్యాభర్తలు నిర్వహిస్తున్నారు. శుక్రవారం సాయంత్రం స్టేషనరీ, నిత్యవసర సరుకులకు కామారెడ్డి వెళ్లి తిరిగి వస్తుండగా గొల్లపల్లి ఎక్స్ రోడ్ వద్ద వర్షంలో బైకు అదుపుతప్పి క్రింద పడటంతో ముఖానికి, శరీర భాగాలకు గాయాలయ్యాయి. ఎదురుగా వస్తున్న పెద్ద బోయిన లింబాద్రికి చెందిన ఆటో కు బైక్ డీ కొట్టడంతో అదుపుతప్పి రోడ్డు క్రింద పడటంతో, లింబాద్రి తో పాటు భార్య కు గాయలవడంతో ముగ్గురిని 108 లో చికిత్స నిమిత్తం కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ పద్మ దినేష్ మృతి చెందాడని భార్య పద్మజ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుగుతున్నట్లు ఎస్సై నరేష్ తెలిపారు.





## సీసీ రోడ్లకు భూమి పూజ

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మహేందర్ రెడ్డి

**ప్రజా జ్యోతి జుక్కల్ ఆర్సీ మార్చి 22** పెద్ద కొడప్ గల్ మండలంలో సముందర్ తండాలో సీసీ రోడ్డు పనులకు మండల కాంగ్రెస్ అధ్యక్షులు మహేందర్ రెడ్డి భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జుక్కల్ నియోజక వర్గ ఎమ్మెల్యే తోట లక్ష్మికాంత రావ్ ఆధ్వర్యంలో అభివృద్ధి పనులు వేగవంతంగా కొన సాగుతున్నాయని తెలిపారు.అభివృద్ధి పనుల సమాచారం ఎప్పటికప్పుడు అదికారుల ద్వారా తెలుసుకుని నాయకులను,అధికారులను సమన్వయ పరిచి పనులు వేగంగా కొనసాగే విధంగా ఎమ్మెల్యే చర్యలు చేపడుతున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.ద



## కాలభైరవ స్వామి ఆలయంలో భైరవ హెూమం

**రామారెడ్డి మార్చ్ 22 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండలం ఈసన్నపల్లి రామారెడ్డి గ్రామాలలో వెలసిన పవిత్ర పుణ్యక్షేత్రం శ్రీకాళభైరవ స్వామి ఆలయంలో శనివారం ఆలయంలో స్వామివారికి బహుళ అష్టమి సందర్భంగా భైరవ హెూమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి శ్రీనివాస్ శర్మ, ఈవో ప్రభు గుప్తా, జూనియర్ అసిస్టెంట్ లక్ష్మణ్, సహాయకులు నాగరాజు, భాను, భక్తులు ప్రజలు తదితరులు పాల్గొని భైరవ హెూమం కార్యక్రమాన్ని నిర్వహించారు.

# బాలవికాస ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ నీటి దినోత్సవం







**నాగిరెడ్డిపేట్,మార్చి 22( ప్రజాజ్యోతి):** ప్రపంచ నీటి దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం బాలవికాస ఆధ్వర్యంలో నాగిరెడ్డిపేట మండలంలోని మల్తూమ్మెద గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులచే గ్రామంలో నీటి పొదుపు పై ఘనంగా ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా బాలవికాస ప్లాంట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ మాట్లాడుతూ బాల వికాస సంస్థ గత 30 సంవత్సరాలుగా అన్ని వర్గాల ప్రజలకు నీటి ప్రాముఖ్యతను తెలియజేస్తూ,నీటి వనరుల సంరక్షణ కార్యక్రమాలను చేపడుతూ నీటి సంరక్షణ ద్యేయంగా ర్యాలీలు మానవహారాలు నిర్వహించి అవగాహను కల్పిస్తుందని ప్రతి వ్యక్తి నీటి చుక్కను పొదుపుగా వాడుకోవాలని, బావి తరాల కోసం నీటిని ఆదా చేయాలని, ఇంటి ఆవరణంలో ఇంకోటి గుంతని ఏర్పాటు చేసుకొని వర్షపు నీటి బొట్టును ఒడిసిపట్టి భూగర్భ జలాలు పెంపొందించేందుకు కృషి చేయాలని గ్రామ ప్రజలకు,విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బాలవికాస ప్రతినిధి సప్తగిరి, ఉపాధ్యాయులు పంచాయతీ కార్యదర్శి,బాల వికాస కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.